
ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

## ముగిసిన తొలిరోజు గ్రూప్1 మెయిన్స్ పరీక్ష

- అభ్యర్థుల కొంపముంచిన నిమిషం ఆలస్యం నిబంధన
- పరీక్షా కేంద్రాల వద్ద కన్నీళ్లు పెట్టుకున్న అభ్యర్థులు
- బేగంపేట సెంటర్‌లోకి గోడ దూకిన అభ్యర్థి
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఏడ్చి స్పృహ తప్పి పడిపోయిన ఓ మహిళ
- ఈ నెల 27 వరకు కొనసాగనున్న ఎగ్జామ్స్



2

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | మంగళవారం | 22.10.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అముల్యం



# త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసులు

- అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం
- చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి సర్కార్ కొలువు
- రాష్ట్రంలో క్రైమ్ రేటు, డ్రగ్స్‌ను పూర్తిగా అణచివేసేందుకు చర్యలు
- పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమంలో సీఎం రేవంత్
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి శంకుస్థాపన

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

త్యాగానికి, సేవలకు పోలీసులు ప్రతీక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సమాజంలో పోలీసులు ఏది జరిగిన ప్రాణాలను తెగించి ముందుంటారని అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు ఆయన నివాళులర్పించారు. అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల త్యాగాలు మరవలేనివని, కేఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర, పరదేశీ నాయుడు వంటి అధికారుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణలో

మిగతా 2లో..




## రేవంత్, బండి సంజయ్
# రహస్య మిత్రులు

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మంత్రులే కూలుస్తారని బండి బాధపడుతుండ్రు**

- రేవంత్ లాంటి సీఎం ఏ దేశంలోనూ లేడు
- లక్షన్నర కోట్లు జేబులో వేసుకుంటామంటే ఊరుకోం?
- అనాలోచిత నిర్ణయాలతో పరిశ్రమలు తరలిపోతున్నాయి
- కాంగ్రెస్ చేతకానితనంతో ఫాక్స్‌కాన్ వెళ్లిపోయింది
- విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు అని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడిపోతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి

మిగతా 2లో..



## జీహెచ్ఎంసీలో 'పవర్' అంబులెన్స్‌లు

- 1912కి కాల్ చేస్తే స్పందించనున్న అత్యవసర సిబ్బంది
- అన్ని డివిజన్లలో 24 గంటలు పాటు సేవలు
- దేశంలో ఎక్కడా లేని విధంగా నిర్ణయం
- వాహనాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2

## పదేళ్ల అనాథ బాలికపై అత్యాచారం

- దారుణానికి ఒడిగట్టిన జిల్లా లీగల్ సర్వీసెస్ అటెండర్
- ఏడుస్తూ వచ్చి బాలసదన్ సిబ్బందికి చెప్పిన బాధితురాలు
- ఈ నెల 14న ఘటన.. గోప్యంగా ఉంచిన అధికారులు
- నిందితుడిపై పోక్సో కేసు నమోదు..
- భువనగిరి బాలసదన్‌లో ఘటన

2

# పోలీసులే రెచ్చగొట్టి.. దాడులకు పాల్పడ్డారు

**ఘటనపై ప్రభుత్వం పట్టించుకోవట్లేదు**

- హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే ఊరుకోం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- ఆలయాలను పరిరక్షించండి
- గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మకు బీజేపీ నేతలు వినతి పత్రం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం నిమ్మకు నీరేతినట్లు వ్యవహరిస్తోందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. సోమవారం హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులపై

మిగతా 2లో..





2

## దళారులను నమ్మి మోసపోవద్దు

- తూకం పేరుతో మోసం చేస్తారు జాగ్రత్త
- ప్రైవేట్ వ్యాపారస్తులు సీసీఐ మద్దతు ధరకే కొనాలి
- రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## సెటైర్లు మానేసి.. సలహాలు ఇవ్వండి

- రైతుబంధు, హైడ్రా, మూసీ అంటూ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదు
- కేసీఆర్‌కు అనుభవం ఉండే కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ చేశారా?
- కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ సెటైర్లు మానేసి మంచి సలహాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై అదే పనిగా నిరాధార ఆరోపణలు

మిగతా 2లో..





## రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలం

**హిందువుల మనోభావాలు దెబ్బతీస్తుండ్రు**

- ఆలయాల మీద దాడులపై విచారణ జరపాలి
- నిందితులపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేపడుతాం
- బీజేపీ నేతలు రఘునందన్‌రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి

2



2

## ఇప్పుడు జోక్యం చేసుకోం

- గ్రూప్-1 పరీక్షల వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ
- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై సుప్రీంను ఆశ్రయించిన అభ్యర్థులు
- ఈ దశలో వాయిదా వేయడం సరికాదన్న ధర్మాసనం
- రిజల్ట్ కు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచన

# పదేళ్ల అనాథ బాలికపై అత్యాచారం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

పదేళ్ల బాలికపై ఓ నీచుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన భువనగిరి జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో చోటు చేసుకుంది. అనాథ బాలికపై జిల్లా లీగల్ సర్వీసెస్‌కు చెందిన అటెండర్ అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 14న బాలసదన్ లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీఓతో పాటు మరికొందరు హాజరయ్యారు. అదే కార్యక్రమానికి నిందితుడు కూడా డీసీపీవోతో పాటు వచ్చాడు. అదే సమయంలో ఓ బాలిక రూమ్‌లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన నిందితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే విషయాన్ని ఏడుస్తూ వచ్చి విషయాన్ని బాలసదన్ సిబ్బందికి చెప్పింది. అయిన కూడ వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. విషయం బయటకు వస్తే అందరూ ఉద్యోగాలు పోతాయంటూ అందులోని ఓ అధికారి హెచ్చరించినట్లు తెలుస్తోంది. విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు బాధితురాలిని భువనగిరి బాలసదన్ నుంచి వలిగొండలోని ఒక ప్రైవేటు అనాథాశ్రమానికి తీసుకువెళ్లారు. అనంతరం విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై ఫిర్యాదు రావడంతో భువనగిరి పట్టణ పోలీసులు ఈ ఘటనపై ఫోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



# జీహెచ్ఎంసీలో 'పవర్' అంబులెన్స్‌లు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మహా నగరంలో విద్యుత్ అత్యవసర సేవల పునరుద్ధరణ కోసం సెంట్రల్ బ్రేక్ డౌన్ పటిష్టం చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇందు కోసం విద్యుత్ అంబులెన్స్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం ఈ వాహనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్‌లు ఉన్నాయని, ప్రతి డివిజన్‌కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని భరోసా ఇచ్చారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్తో సిద్ధంగా ఉంటారని తెలిపారు.

# త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)



క్రైమ్ రేటును, డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణచి వేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకొవాలన్నారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ స్థాయి పోలీసులు డ్యూటీలో ఉండగా వీరమరణం పొందితే రూ. కోటి పరిహారం ఇస్తామని కూడా ప్రకటించారు. ఎస్ఐ, సీఐ స్థాయి అధికారులకు రూ. 1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 1.50 కోట్లు, ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ. 2 కోట్లు పరిహారం ప్రభుత్వం నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఒక వేళ విధుల్లో ఉండగా.. అంగవైకల్యం పొందితే రూ. 50 లక్షలు, చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి సర్కారు కొలువు ఇస్తామని ప్రకటించారు.

**పోలీసులు సమాజానికి రోల్ మోడల్స్..**

సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. మతోన్మాద శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. కొంతమంది హైదరాబాదులో శాంతి లేకుండా అలజడి సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన సంఘటనలో నేరగాలను కఠినంగా శిక్షిస్తామన్నారు. కొంతమంది వ్యక్తులు కావాలనే సమాజంలో అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సంయమనం పాటించాలి, ఎంతో భావోద్వేగంతో పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. మతోన్మాద శక్తులను ఈ తరహా నేరగాళ్లను శిక్షించాలని అధికారులను ఆదేశిస్తున్నానన్నారు. వివిధ మతాల పండుగలకు పోలీసులు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. పోలీసులు సమాజానికి రోల్ మోడల్స్ అన్నారు. హుందాగా గౌరవంగా బతుకుదామన్నారు. పోలీస్ శాఖను ప్రతిపక్షాలు గమనిస్తుంటాయన్నారు.

**గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిందేమీ లేదు: మంత్రి శ్రీధర్ బాబు**

రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గత ప్రభుత్వం పార్టీ కోసం పోలీసులను ఉపయోగించుకుంది తప్ప.. ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో యువత శ్రేయస్సు కోసం మొదటిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిందేమీ లేదని, తెలంగాణ వచ్చాక గ్రూప్1 మెయిన్స్ నిర్వహిస్తున్నామన్నారు.

# రేవంత్, బండి సంజయ్ రహస్య మిత్రులు

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడటం లేదన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అమృత్ స్కాంలో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా ఇప్పటికీ స్పందించలేదన్నారు. ఎవరికి ఎవరు దోస్తులో ప్రజలకు అన్నీ తెలుసని వ్యాఖ్యానించారు. అవసరమైనప్పుడు అన్ని బయటపడతాయన్నారు. ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ.300 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ ఛార్జీలు రూ.10 నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని మండిపడ్డారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అన్నారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



**దాడిని ఖండిస్తే తప్పేంటి...?**

ముత్యాలమ్మ గుడిపై దాడిని తాను ఖండిస్తే తప్పేంటి అని కేటీఆర్ ప్రశ్నించారు. తాను ట్వీట్ చేసినందుకు సైబర్ క్రైమ్ అధికారులు లేఖ పంపారని అన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి దగుల్బాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై సీఎం రేవంత్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా? అని నిలదీశారు. లక్షన్నర కోట్లు రేవంత్ జేబులో వేసుకుంటామంటే ఊరుకుంటామా? అని అడిగారు. తెలంగాణ ఉద్యమంలో తమకంటే జర్నలిస్టుల పాత్ర ఎక్కువగా ఉందని చెప్పారు. మూసీ కోసం ప్రభుత్వం పెడుతున్న తంటాలు చూస్తుంటే బాధకలుగుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర పురోగతికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పరిశ్రమలు తెలంగాణ నుంచి తరలిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ చేతకానితనంతో ఫాక్స్‌కాన్ పరిశ్రమ తెలంగాణ నుంచి తరలిపోయిందని చెప్పారు. రిట్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలు వెల్లడించవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, జీవో నెంబర్ 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు విఘాతమని పేర్కొన్నారు. గ్రూప్ 1 అభ్యర్థుల తరుపున సుప్రీంకోర్టులో కేసు వేసిందే బీఆర్ఎస్. కపిల్ సిబల్ లాంటి ప్రముఖ న్యాయవాదిని తాము నియమించామని తెలిపారు.

# పోలీసులే రెచ్చగొట్టి.. దాడులకు పాల్పడ్డారు

(మొదటి పేజీ తరువాయి)



బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు దేవాలయాలను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడు అని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని, శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీఛార్జ్ చేసి అరెస్టులు చేశారని మండిపడ్డారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారని, మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది ప్రవర్తిస్తున్నారని, పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీ ఛార్జ్ జరిగేలా చేశారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్ ను కోరినట్లు తెలిపారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని, నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని మండిపడ్డారు. వంద నగరాల్లో దాడులకు కుట్ర చేసినట్లు తెలుస్తోందని, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు.

# ముగిసిన తొలిరోజు గ్రూప్1 మెయిన్స్ పరీక్ష

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో : తెలంగాణలో తొలి రోజు నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ముగిసింది. సోమవారం నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలు ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు క్వాలిఫై అయ్యారు. పరీక్షలను వాయిదా వేయాలంటూ ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. పరీక్ష గది, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించారు. హైదరాబాద్ జిల్లాలో 5,613 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 4,896 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 87.23% హాజరైనట్టు ఆర్డీవో జైపాల్ రెడ్డి తెలిపారు. పలు చోట్ల పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గేట్లు తాళం వేయడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అభ్యర్థులు చాలాసేపు వేడుకున్నారు. కానీ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని సిబ్బంది చెప్పారు. దీంతో చాలామంది వెనుతిరిగారు. సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన మాథ్యూస్ అనే అభ్యర్థిని పోలీసులు అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులుపెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు సిబ్బంది విషయం తెలుసుకుని ఆమెకు సాయం చేశాడు.

# సెటైర్లు మానేసి.. సలహాలు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని కేటీఆర్ మంత్రి మండిపడ్డారు. రైతు బంధు, ప్రభుత్వ ఉద్యోగాలు, హైడ్రా, మూసీ నిర్వాసితుల విషయంలో కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని పొంగులేటి ధ్వజమెత్తారు. అనుభవం లేకనే తప్పులు మీద తప్పులు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలని హితవుపలికారు. రేవంత్ రెడ్డికి మంచి పాలనా దక్షిత ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్‌కు ఏం అనుభవం ఉందో చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఏం అనుభవం ఉందని ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం అనుభవం ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా పని చేశావో చెప్పాలని కేటీఆర్‌కి సూచి ప్రశ్న వేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు కూడా అనుభవం ఉండే మంత్రిగా చక్రం తిప్పారా అంటూ ధ్వజమెత్తారు.

ప్రజలకు సేవ, మంచి చేయాలనే తపన ఉండాలని తప్ప అనుభవంతో పని లేదని పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేయాలనే ఆలోచనతో ఉందని, తమపై ఇకనైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని కేటీఆర్‌కు మంత్రి హితవు పలికారు. ఎవరెన్ని ప్రచారాలు చేసినా తెలంగాణ ప్రజలు వారి మాటలు నమ్మరన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలం




**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మనోభావాలు దెబ్బతీస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్‌పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై రేవంత్ ప్రభుత్వంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో మందిరాలపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర డీజీపీకి విజ్ఞప్తి చేశామని అన్నారు. పర్సనాలిటీ డెవలప్మెంట్ పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ట్రైనింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. సోమవారం డీజీపీ జితేందర్‌ను ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడుతూ.. డీజీపీకి ఆలయాలపై దాడుల విషయం తెలిసిన ఆయన ఎందుకు మౌనంగా ఉంటున్నారని రావు ప్రశ్నించారు.

**పునరావృత్తం అయితే ఊరుకోం...**

ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసిన ఘటనలో అరెస్ట్ చేసిన హిందువులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ స్లీపర్స్ సెల్స్‌కు రాష్ట్రంలో ట్రైనింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. ఇది పోలీసులకు సమాజానికి మంచిది కాదని అన్నారు. రాజకీయ అవసరం కోసం దీనిని డైవర్ట్ చేయొద్దని అన్నారు. ప్రజలే పోలీసులపై దాడి చేసినట్లు పోలీసులు కొన్ని వీడియోలు విడుదల చేస్తున్నారని ఇది కరెక్ట్ కాదని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసిన వారి మీద చర్యలెందుకు తీసుకోవడం లేదని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు వైఫల్యం చెందాయని మండిపడ్డారు. ఆలయంపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు. తెలంగాణలో ఇలాంటివి పునరావృత్తం అయితే ఊరుకొనే ప్రసక్తే లేదని ఏలేటి మహేశ్వరరెడ్డి హెచ్చరించారు.

# ఇప్పుడు జోక్యం చేసుకోం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

గ్రూప్ 1 పరీక్షలను వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయడానికి నిరాకరించింది. దీంతో మెయిన్స్ పరీక్షలు యథావిధిగా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఉన్న దశలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు సీజే చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్1 మెయిన్స్ రిజర్వేషన్ల అమలు విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మరోవైపు గ్రూప్1 పరీక్షల్ని నిర్వహించందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుంచి అభ్యర్థులు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ దశలో పరీక్షలు వాయిదా వేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. నవంబర్ 20న తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగనున్నందున వాయిదా వేయాల్సిన అవసరం లేదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఇప్పుడున్న దశలో పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులు గందరగోళానికి గురవుతారని, ఈ పరిస్థితుల్లో వాయిదా వేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ప్రైవేట్ వ్యాపారస్తులు తూకంతో మోసం చేసే అవకాశాలున్నాయని, దళారుల చేతిలో మోసపోవద్దని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. అన్ని పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు జాగ్రత్తగా ఉండాలని, రైతులను అందరూ మోసం చేస్తుంటారని సూచించారు. తెలంగాణలో అధిక వర్షాల వల్ల ఇబ్బందుల్లో రైతులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని చోట్ల సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకి నష్టం జరగకుండా చూడాలన్నారు. మద్దతు ధర కంటే ఎక్కువగా కొనుగోళ్లు చేసేలా చూడాలని అన్నారు. రైతులు హార్టికల్చర్ వైపు మళ్ళితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఎక్కువగా ఆదాయం వచ్చే వాటికి రైతులు మళ్లాలని తెలిపారు. అన్ని పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర ఇస్తుందన్నారు. కష్టమైనా నష్టమైనా ప్రభుత్వం కొనుగోళ్లు చేస్తుందని క్లారిటీ ఇచ్చారు.



**ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం..**

ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులు మోసపోకుండా సీసీఐ కేంద్రాల దగ్గర అగ్రికల్చర్, రెవెన్యూ, మార్కెటింగ్, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేసే విధంగా చైర్మన్, ఎండీలకు ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. తేమ విషయంలో రైతులకు నచ్చచెప్పాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారస్తులు సీసీఐ ప్రకటించిన మద్దతు ధరకే కొనాలన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పత్తి.. మిర్చి పంటలు పండించే రైతులు హార్టికల్చర్‌వ్యవసాయం చేస్తూ.. పామాయిల్ పంటను సాగు చేస్తే లాభాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. పామాయిల్ పంటలో అంతర పంటగా మరో పంట కూడా సాగు చేసుకోవచ్చన్నారు. ఖర్చు తక్కువ, ఆదాయం ఎక్కువ పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. పత్తి రైతులను మోసం చేసే ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు కొత్త కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో క్వింటాల్ పత్తి ధర రూ.7,521గా ఉందని, రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గరిష్ట ధర పొందాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఎనుమాముల మార్కెట్‌కు వచ్చిన ప్రతి బస్తా పత్తిని కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

# 'నారాయణ'లో ఇంటర్ స్టూడెంట్ మృతి

**ఉరి వేసుకొని ఆత్మహత్య**

**దసరా సెలవుల అనంతరం కాలేజీకి వచ్చిన విద్యార్థిని**

**కాలేజీకి వచ్చిన రోజే సూసైడ్**

**విద్యార్థి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**

**కాలేజీ ఫర్నిచర్‌ను ధ్వంసం.. ఉద్రిక్తత పరిస్థితి**

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

హైదరాబాద్ బాచుపల్లి నారాయణ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న అనూష(16) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు కాగా వీరిలో రెండో కుమార్తె అనూష (16) బాచుపల్లి చౌరస్తాలోని నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన అనూషను ఆదివారం మధ్యాహ్నం తల్లిదండ్రులు హాస్టల్లో వదిలి వెళ్లారు. తల్లిదండ్రులు నగరం దాటేలోపే అనూష స్పృహ కోల్పోయిందని కాలేజీ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. తల్లిదండ్రులు కాలేజీకి వెళ్లేసరికి అనూష ఉరి వేసుకొని చనిపోయిందని నారాయణ సిబ్బంది తెలిపారు. తల్లిదండ్రులు వచ్చేసరికి విద్యార్థిని మృతదేహాన్ని కాలేజీ సిబ్బంది, బాచుపల్లి పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. తమ బిడ్డ అనూష ఆత్మహత్యకు నారాయణ కాలేజీ సిబ్బందే కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాలేజీ ఎదుట తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనూష మృతిపై ఆమె తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బాచుపల్లి నారాయణ కాలేజీ ముందు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. విద్యార్థిని బంధువులు నారాయణ కాలేజీలో ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం చేశారు. ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి, బంధువులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.







ప్రజాభూమి

## గునుకుల కొండాపూర్ లో ఎల్లమ్మ గుడిలో చోరి

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**

గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో గురువారం సోమవారం మధ్య రోజుల్లో దొంగలు పడి మూడు తులాల వెండి ముక్కుపుడక తో పాటు హుండీలో ఉన్న సుమారు ఐదు వేల నగదును ఎత్తుకెళ్లారని గుడి అధ్యక్షుడు న్యాలపట్ల పర్శరాం పోలీసులకు పిర్యాదు చేశారు. పర్శరాం గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాండ్ర నరేశ్ తెలిపారు.



## ఉద్యమకారుల ఫోరం టౌన్ అధ్యక్షులుగా గొడిశాల రమేష్

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గొడిశాల రమేష్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ టౌన్ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది ఈ సందర్భంగా గొడిశాల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు అవకాశం కల్పించిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్ కి రాష్ట్ర నాయకులకు జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి కి మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు



### రైతులు కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- దళారులను నమ్మి మోసపోవద్దు
- కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర
- కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి, కరీంనగర్**

రైతులు ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారి వ్యవస్థను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ఆమె మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర ఉంటుందని అన్నారు. రైతులు తరుగు, తాలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

**నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి:**

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు తాము పండించిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలని ఆయన అన్నారు. రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోల్లు చేపట్టిందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఓ కిరణ్మయి, ఐకేపీ ఏపీఎం లావణ్యతో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి , కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, డైరెక్టర్ లు న్యాల పట్ల కనకయ్య, చాడ మౌనిక, మాతంగి అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, చిటకూరి అనంత రెడ్డి, బొడ్డు సునీల్, ఒగ్గు దామోదర్, బేతెల్లి రాజేందర్ రెడ్డి, ముల్కల మల్లేశం, బొల్లి రవీందర్, రాజయ్య, కురుమెల్లి రమేష్, కొండా పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగపూరి శంకర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సూదగోని మల్లేశం గౌడ్, తాళ్లపల్లి రవి గౌడ్,లింగంపెల్లి హరీష్ పాల్గొన్నారు.



## ఎస్జిఎఫ్ అండర్ 14 పోటీల్లో సత్తా చాటిన వేములవాడ విద్యార్థులు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 ఎస్జిఎఫ్ పోటీలలో వేములవాడకు చెందిన 9వ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ కు సిల్వర్ మెడల్, ఆరవ తరగతి చదువుతున్న జట్టి శ్రీనిధికి బ్రౌంజ్ మెడల్, పోకల అనన్య కు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మెడల్స్ గోదావరిఖని ఏఎస్పి రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. తమ స్కూల్ పిల్లలకు మెడల్స్ రావడం సంతోషంగా ఉందని కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా సంతోషం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక జీవితంతోనే మనశ్శాంతి




**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ పట్టణంలో దువ్వ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమంలో ప్రారంభించారు.. వేణు గోపాల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు..వేములవాడ పట్టణంలో శ్రీ మద్భాగవత సప్తాహ 7 రోజుల పాటు ప్రవచనములు నిర్వహించడం అభినందనీయం అన్నారు.. ఆధ్యాత్మిక భావం పెంపొందించడంతోపాటు జీవితంలో సన్మార్గంలో నడవడానికి ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి మొదటి నుంచి ముందు వరుసలో ఉంటానని పేర్కొన్నారు.. భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక చింతనలో ఒక దిక్సూచిగా ఉందని అన్నారు..

# రాజకీయాల్లోకి వద్దాం.. మార్పు తెద్దాం






- నేటి విద్యార్థులే రేపటి నాయకులు
- వారసత్వ రాజకీయాలు.. అభివృద్ధికి ఆటంకాలు
- యువత చేతుల్లోనే దేశ ప్రగతి
- స్వశక్తితో ఆలోచిద్దాం.. విజయాలు సాధిద్దాం
- స్వార్థాన్ని పక్కనబెడుదాం.. సమాజం కోసం పాటుపడుదాం
- ప్రలోభాలకు లొంగకుండా.. పట్టభద్రుడిని ఎన్నుకుందాం..
- యువతకు ఎన్టీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ పిలుపు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్**

'లేవండి.. మేల్కొనండి.. గమ్యం చేరేవరకూ.. విశ్రమించకండి. దేశ ప్రగతి యువత చేతుల్లోనే ఉంది. ఇది ఎందరో మహనీయులు చెబుతున్న మాట. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలని స్వశక్తితో మంచి ఆలోచనలతో అడుగులు వేస్తూ విజయాలు సొంతం చేసుకొని అటు కుటుంబానికి, ఇటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఎన్టీఎస్ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ లోని పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్ లో నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్.టీ.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రులు మరియు విద్యార్థి యువత తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా తెలంగాణ చౌక్ నుంచి 250 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మనగర్‌లోని ఇందిరాగార్డెన్స్‌కు చేరుకుని.. అక్కడ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి హాజరై బుర్ర సంజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల్లో పెద్ద పెద్ద హోదాల్లో ఉన్న వారంతా ఒకప్పటి విద్యార్థి నాయకులే అన్న విషయాన్ని గుర్తించాలని సంజయ్ సూచించారు. ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇలా ఇంకెందరో యువ నాయకులుగానే వచ్చి రాజకీయాల్లో ఇప్పుడు ఈ స్థాయికి చేరారని తెలిపారు. విద్యార్థులుగా ఉండి పోరాడి.. వారు దేశ రాజకీయాల వరకూ ఎదిగారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అందుకే.. నేటి విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులు అన్న విషయాన్ని మరువద్దని పిలుపునిచ్చారు. వారసత్వ రాజకీయాలకూ స్వస్తి పలకాలంటే యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలని కోరారు. వారసత్వ రాజకీయాలతో ఆ కుటుంబాలే బాగుపడుతాయని.. దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం ఉండబోదని అన్నారు. 'ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు.. విజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం.. ఇదే మీకు ఆదర్శం. యువత స్వార్థాన్ని పక్కనబెట్టి సమాజ అభివృద్ధికి, దేశానికి ఆదర్శంగా ముందుకు సాగాలి' అని సంజయ్ పేర్కొన్నారు. రా.. యువత.. రాజకీయాల్లోకి.. మార్చు దేశ ప్రగతిని అంటూ పిలుపునిచ్చారు. యువత కచ్చితంగా రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని, సమాజంలోని మేధావులు చెబుతున్న అభిప్రాయమూ ఇదేనని అన్నారు. 'యువత రాజకీయాల్లోకి వస్తేనే సమాజంలో మార్పు సాధ్యం. యువశక్తి, ఉత్సాహం, తాజా దృక్పథాలు, అనివార్యమైన ఆస్తులు దేశాన్ని ఆవిష్కరణ పురోగతి దిశగా కొత్త శకంలోకి నడిపించడానికి ఉపయోగించబడతాయి' అని అన్నారు. యువత శక్తులను ఉత్పాదక పద్ధతిలో సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమాలు, సమానత్వం, హక్కుల కోసం పోరాటంలో ముందుండాలని సంజయ్ పిలుపునిచ్చారు. 'లక్ష్య సాధన దిశగా యువత పయనిస్తేనే దేశ భవిష్యత్తు సాధ్యమని అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి యువతకు విజయ సాధనకు మార్గాలు. యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానందుడు. ఆయన ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి. భారత సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన వ్యక్తిగా వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ దేశభక్తితోపాటు మన సంస్కృతిని కాపాడేందుకు కట్టుబడి ఉండాలని, వివేకానందుని జీవిత చరిత్రను చదవడంతోపాటు ఆయన అడుగుజాడల్లో నడవాలని సంజయ్ కోరారు. మనలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను దేశం కోసం, సమాజం కోసం వినియోగించాలని పేర్కొన్నారు. మంచి మార్గంలో నడుస్తూ యువత సమాజ సేవ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 'అపారమైన విశ్వాసం.. అనంతమైన శక్తి.. ఇవే విజయ సాధనకు మార్గాలు. యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. గుట్టలను సైతం పిండి చేసే శక్తి సామర్థ్యాలు యువతవి' అంటూ యువతను మోటివేట్ చేశారు. 'దేశంలో మార్పు సాధించాలన్నా.. రాజకీయాల్లో మార్పు రావాలన్నా.. అది యువతకే సాధ్యం. యువ శక్తి తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు' అని గుర్తుంచుకోవాలని సంజయ్ అభిప్రాయపడ్డారు. 'సీవీ రామన్ రామన్ ప్రభావం ఆవిష్కరించారు. ఏపీజే అబ్దుల్ కలాం అంతరిక్ష ప్రయోగాలు మరియు రక్షణ క్షిపణులకు కేరాఫ్ అడ్రస్. విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష ఉపగ్రహాలు, రాకెట్లు తయారు చేశారు. రాజ్ రెడ్డి ఎ ఐ , సాంకేతికత నిపుణుడు. శ్రీనివాస్ రామానుజన్ గణితంలో వివిధ పద్ధతులు, శ్రేణులను ఆవిష్కరించారు. వీరంతా మనకు స్ఫూర్తి' అని అన్నారు. 'మరికొద్ది నెలల్లోనే పట్టభద్రుల ఎన్నికలు రాబోతున్నాయి. మనం చదువుకున్న వాళ్లం. అందరం చేసిన పొరపాటు మనం చేయకూడదు. సాధారణ ఎన్నికల వేళ ఓట్లను అమ్ముకోవడం ఆనవాయితీ. కానీ.. దేశ భవిష్యత్తును తీర్చబోయే యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దు. మనసా.. వాచా.. ఖర్మనా.. ఓటు హక్కును వినియోగించుకుందాం. ఓటరు నమోదు చేసుకుందాం.. ఓటు వేద్దాం..' అని పట్టభద్రుల ఎన్నికలను ఉద్దేశించిన సంజయ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేద్దాం.. నచ్చిన నాయకుడిని ఎన్నుకుందాం అంటూ పిలుపునిచ్చారు. భవిష్యత్‌కు గ్యారంటీ చూపే నాయకుడే తమకు కావాలని, విద్యావేత్తలకు పట్టం కడుదామని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి దారం సతీష్ రెడ్డి , నాయకులు సాయి పటేల్, రాకేష్ , సంతోష్ , మహేశ్వర్ సాత్విక్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్



**ప్రజా భూమి, ప్రతినిధి వేములవాడ:**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలో పలువురికి మంజూరు అయిన 11 లక్షల 38 వేల 500 విలువగల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని వేస్తుందని. ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురికి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.. వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఆది శ్రీనివాస్ తోనే సాధ్యమని అన్నారు.అలాగే టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండించారు..మరోసారి ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వారు అన్నారు..



## పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి, కాగజ్ నగర్**


పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ మండలం రేగులగూడ గ్రామంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ మహేందర్ ల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నిరుపేద 40 కుటుంబాలకు దుప్పట్లు, రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస రావు, కాగజ్ నగర్ రూరల్ ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ నుండి శబరిమల వరకు మహా పాద యాత్ర

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలం దాచారం గ్రామానికి చెందిన. గాజె రాజు మొదటిసారి అయ్యప్ప మాల ధరించి ఆ మణికంఠ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి దాచారం నుంచి మహాపాదయాత్ర చేపట్టారు రైతులు బాగుండాలనిరైతులపంటలు బాగా పండాలని ఉద్దేశంతోనే మహా పాదయాత్ర సాంప్రదాయ పద్ధతిలో నియమాలు పాటిస్తూ పాదయాత్ర చేస్తున్నారని గాజె రాజుతెలిపారు



## శాతవాహన వీసీ ని కలిసిన బీసీ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

శాతవాహన నూతన వీసీ ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం శాతవాహన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ కుమార్ ని శాలువా కప్పి పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు వీసీ తో మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, బి.ఎడ్ మరియు ఎమ్.ఎడ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ఏర్పాటు చేయాలని కోరారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని తోటపల్లి శివారులో రోడ్డు ప్రమాదంలో గోదావరిఖని పట్టణానికి చెందిన బోనగిరి మనోజ్ ,కొత్తగూడెం కు చెందిన జోన్ అన్విత్ లు బెజ్జంకి వైపు వస్తుండగా రెయిలింగ్ తాకడం వలన ప్రమాదం జరిగింది.సోమవారం ఉదయం 11 గంటల సమయంలో వారిద్దరూ కరీంనగర్ నుండి ప్యాషన్ బైక్ పై బెజ్జంకి వైపు వస్తుండగా తోటపల్లి గేట్ దాటిన తర్వాత అతివేగం వల్ల రోడ్డుకు ఎడమవైపు గల రైలింగ్ కు బైక్ నడుపుతున్న మనోజ్ ఢీకొట్టాడు. దాంతో తీవ్ర గాయాలైన మనోజ్ ను వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగు గంటల సమయంలో మరణించారు.అన్విత్ కు ఎడమ కాలుకు ఇతర చోట్ల స్వల్ప గాయాలు అయ్యాయి.పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుని కుటుంబానికి శవాన్ని అందజేశారు.







## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

- కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి.
- ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం.
- పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఫ్లాగ్ డే నిర్వహణ

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన వారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మీడియాతో మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను ఫ్లాగ్ డే సందర్భంగా స్మరించుకుని నివాళులు అర్పించామన్నారు. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా పారా మిలిటరీ మరియు రాష్ట్ర పోలీసులు అమరులయ్యారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు. అమరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమీషనర్ మాట్లాడి వారి సేవలను కొనియాడారు. వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## దేశ రక్షణ కోసం పాటుపడేది బీజేపీయే

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**



బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు కోలిపాక రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.బెజ్జంకి మండలంలోని 23 గ్రామాల్లో ఉన్న 42 బూతులలో సభ్యత్వ నమోదు జరుగుతున్న సరళిని పరిశీలించి,అన్ని బూతులలో కూడా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలని మరియు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతుందని దేశ అభివృద్ధి సంక్షేమం కేవలం భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమని ప్రపంచ దేశాల్లో మన దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో రకాల సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వారి యొక్క పట్టుదల దేశ అభివృద్ధిపైనే తప్ప మరొక ఉద్దేశం లేదని కేవలం 45 రోజుల్లో దాదాపు 10 కోట్ల పైన సభ్యత్వాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమైని మరియు తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ పార్లమెంటు ప్రథమ స్థానంలో ఉండడం ప్రతి ఒక్క కార్యకర్త యొక్క కృషి పట్టుదలని ఇంత పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,బీజేవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్‌యాదవ్,సభ్యత్వ నమోదు కన్వీనర్ గంప రవికుమార్,బీజేవైఎం మండల అధికార ప్రతినిధి అన్నాడి అజిత్ రెడ్డి ,గంగుల ఎల్లం,బోయిన హరీష్,తూముల శ్రావణ్,కొమిరే వంశీ,జంపెల్లి అజయ్,అజిత్,సాయి శంకర్ సురేష్‌పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ధర్నా

**ప్రజాభూమి ప్రతినిధి, తొర్రూర్ :**




పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపి ధర్నా చేపట్టడం జరిగింది.ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని,పేద , మధ్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అలాంటి వారికి ఉన్నత విద్య ను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్ ,డిగ్రీ, మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు అని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి నాయకులు మహేష్,రవి, గణేష్, మనోజ్, కార్తీక్,సాయి, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ కు రెండు గోల్డ్ మెడల్స్

**3 రోజుల పాటు జరిగిన సౌత్ ఇండియా ఏవోఐ కాన్ఫరెన్స్**

**బన్సీలాల్ పేట్ ప్రతినిధి, ప్రజాభూమి:**




గాంధీ ఆసుపత్రి ఈఎన్‌టీ హెచ్ ఓడీ ప్రొఫెసర్ డా.జే. భూపేందర్ సింగ్ రాథోడ్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. హైదరాబాద్ శామీర్ పేట అలంకృతా రిసార్ట్ లో ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు జరిగిన 19వ సౌత్ ఇండియా, తెలంగాణ ఏవోఐ ( అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలాజిస్ట్స్ ఆఫ్ ఇండియా ) కాన్ఫరెన్స్ లో బెస్ట్ సర్జికల్ వీడియో ప్రజెంటేషన్, బెస్ట్ పేపర్ బై సీనియర్ టీచింగ్ ఫ్యాకల్టీ అనే రెండు విభాగాల్లో డా.రాథోడ్ ప్రతిభ కనబర్చి రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ కాన్ఫరెన్స్ లో తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు డాక్టర్లు గాంధీ ఈఎన్‌టీ హెచ్ఓడీ ప్రొఫెసర్ డా.భూపేందర్ రాథోడ్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాలల మహా పాదయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి,నెల్లికుదురు :**

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరగబోయే మాలల మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మాల మహానాడు గ్రామ అధ్యక్షులు నాగేల్లి సుధీర్ అధ్యక్షతన జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ జిల్లా అధికారప్రతినిధి చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగేల్లి వెంకన్న బేతమల్ల మనోజ్ ప్రధాన కార్యదర్శి పప్పుల అంజి మాల మహానాడు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పప్పుల వెంకన్న, బేతమల్ల చంద్రయ్య సంద అనిల్ , నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,నాగలి బిక్షం,పగిడిపల్లి ప్రభుదాస్, మోటమర్రి యాకసాయిలు, పప్పుల కొమురయ్య,నాగెల్లి కొమురయ్య, ఎలమాద్రి ప్రభాకర్, నాగల్లి రమేష్ బేతమల్ల సురేష్,పప్పుల కుమార్ ఉబ్బని సాంబయ్య, పప్పుల స్వామి, పురం ప్రవీణ్, నాగెల్లి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## హాకా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**ప్రజాభూమి ప్రతినిధి, చిగురు మామిడి :**

రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యంగా ఇందుర్తిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు హాకా ప్రతినిధులు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ది హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకం 2320రూపాయలని, సన్న వడ్లకు మరో 500రూపాయలను ప్రభుత్వం బోనస్ ఇస్తుందని చెప్పారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని వారు తెలిపారు.తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్,హాకా సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి,ఏపీఎం మట్టెల సంపత్, మాజీ జెడ్పిటిసిలు గీకురు రవీందర్,అందే స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,బండోజు రాజేందర్,కంది రాజశేఖర్ రెడ్డి,చింతపూల నరేందర్ పటేల్,ఎండి బాబు మియా,సెంటర్ నిర్వాహకులు బుర్ర కుమార్ స్వామి గౌడ్,పూల లచ్చిరెడ్డి, రజనీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానం అమలు ఆలోచనవిరమించుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**



రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం2020 అమలు చేసే అలోచననురాష్ట్ర ప్రభుత్వం విరమించకొనిరాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ డిమాండ్ చేశారు సోమవారంఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధాన అమలు అలోచన విరమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు ద్వారానేయూజిసి నిధులు వస్తాయని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కానీ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుంది ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలే కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారు నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రనువక్రీకరిస్తున్నది తక్షణమే రాష్ట్రంలో జాతీయ నూతన విద్యా విధాన అమలు అలోచన ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకాంచేసి ఉద్యమిస్తామని హేమంత్ హెచ్చరించారుఈ వినతి పత్ర కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి" వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆది శ్రీనివాస్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడు తూ.. రైతును రాజు చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని, పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు.

## క్యాన్సర్‌పై అవగాహన కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులు




**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట :**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులకు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం క్యాన్సర్ వ్యాధిపై కరపత్రాలు విడుదల చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండలంలో వివిధ గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమం చేపట్టామని, ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో కరపత్రాలు విడుదల చేశామని లయన్ రమాదేవిరెడ్డి పేర్కొన్నారు. పీఎంజిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదేశాల మేరకు చిన్న శంకరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి సింధు, లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, ఫాస్ట్ ప్రెసిడెంట్ నాగరాజు, నర్సింహులు, సీహెచ్‌వో యాదగిరిరావు, వనిత, అనిత, బుజ్జి, ఆశ వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎస్ అగర్వాల్‌లో ఉచిత లేజర్ కంటి శిబిరం



**ప్రజాభూమి ప్రతినిధి, తూప్రాన్ :**

మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా గ్రామస్తులకు, ప్రాథమికంగా వృద్ధులకు అవసరమైన వైద్యసేవలు అందించి వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వృద్ధుల్లో సాధారణ దృష్టి సమస్యలను పరిష్కరించడం, కంటి ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం కోసం కంటి శిబిరం నిర్వహించారు. మరింత వైద్య సహాయం అవసరమైన రోగులకు అదనపు సంరక్షణ కోసం సిఫార్సు చేశారు. ఎమ్మెస్ఎఫ్ఏ స్థానిక బృందం శిబిరం సజావుగా జరిగేలా, కమ్యూనిటీకి అందుబాటులో ఉండేలా చూసింది. ఈ సందర్భంగా ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాగ్ అగర్వాల్ మాట్లాడుతూ 'ముఖ్యమైన ఉక్కు తయారీదారుగా, మన చుట్టూ ఉన్న కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను మేము గుర్తించాం. ఈ నేత్ర శిబిరం ఈ గ్రామాల్లోని వృద్ధులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో మా నిబద్ధతను ప్రతిభింబిస్తుంది. కార్యక్రమంలో రాచూరి నరసింహం, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఈ కంటి శిబిరంలో విజయవంతంగా హాజరైన ప్రజలు అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ కోసం సమాజం అవసరాన్ని ప్రదర్శిస్తున్నారు' అన్నారు.

## నీటమునిగి రైతు మృతి

**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

వ్యవసాయ మోటార్‌ను చెరువులో నుండి తీయబోతు నీట మునిగి రైతు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రఘువుల్లా చంద్రం (50) అనే రైతు ఉప్పరపల్లి చెరువులో మోటర్ పెట్టి తన వ్యవసాయ పొలాన్ని పారిస్తూ ఉండేవాడు. తాను సాగు చేసిన వరికి నీళ్లు సరిపోవడంతో మోటర్‌ను చెరువులో నుంచి తీయబోయి నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నిర్మల, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# అమరుల త్యాగం.. స్మరణీయం



### పోలీస్ అమరవీరుల ఆశయాలు కొనసాగిద్దాం

### కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్





**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**

పోలీస్ అమరుల త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద అమర వీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ మహిపాల్ ఆధ్వర్యంలో స్మృతి పరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీనిచ్చి కలెక్టర్, ఎస్పీ అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతి భద్రతలు చాలా ముఖ్యమని శాంతి భద్రతల విషయంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని పోలీసు పాత్ర సమాజానికి చాలా ముఖ్యమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం 21 అక్టోబర్ 1959లో ఎస్ఐ కరీంసింగ్, 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారిపై దాడి చేసి 10 మందిని హతమార్చారని, అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అమరవీరుల ఫ్లాగ్ డే దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజా సేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడమేనన్నారు. పోలీసులు త్యాగం చేయని రోజు అంటు ఉండదనీ, సెలవులు, పండుగ దినాలు, అధిక గంటలు పని చేయాల్సి రావడం, అవిశ్రాంతంగా పని చేయడం వంటివి కూడా త్యాగాలేనన్నారు. సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని, అమర వీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అనంతరం విధి నిర్వహణలో మరణించి అమరులైన 214 మంది అధికారుల, సిబ్బంది పేర్లను జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్ చదివి వినిపించారు.







## ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన



**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**

కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూటీఎస్ అధికార అభ్యర్థిగా ఉన్న వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీఆర్టీయూ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ కోరారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఇప్పుడు విద్యాసంస్థల్లో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ, గురుకుల పాఠశాలలో మెదక్ జిల్లా పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో సందర్శించి ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకై కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్టీయూ అధికార అభ్యర్థిగా వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యాపకులను కోరారు. వంగ మహేందర్‌రెడ్డి వీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాల మౌలిక వసతులకు, స్వచ్ఛంద సంస్థ ద్వారా సహాయ సహకార సహకారాలు చేపడుతున్నట్లు ఆయన సేవలు ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ గణపతి, శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి, హవెలీ ఘనపూర్ మండల నాయకులు నరేందర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్

**ప్రజాభూమి ప్రతినిధి, తూప్రాన్ :**




తూప్రాన్ పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5శాతం) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నదన్నారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ప్రభుత్వం స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా ఫీజు రీయంబర్స్‌మెంట్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్, కార్తీక్, ఎల్లం, అబు, సాయికిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు కారు దగ్ధం

**ప్రజాభూమి ప్రతినిధి, చేగుంట :**

ఏసీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ప్రమాదవశాత్తు కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో సోమవారం జరిగింది. మెదక్ జిల్లా ఆందోల్ గ్రామానికి చెందిన రాఘవేంద్ర శర్మ చేగుంటలో ఉన్న తమ సమీప బంధువులు ఇంటికి వచ్చారు. డ్రైవర్ కారును ఇంటి ముందు రైస్ మిల్ ఆవరణలో చెట్టు కింద నిలిపి దిగి కొద్ది దూరం నడిచేలోపు కారులో కస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. రామాయంపేట నుండి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పేలోపే కారు పూర్తిగా కాలి బూడిదయ్యింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు రాఘవేంద్ర శర్మ తెలిపారు.

# కుంటలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్**

అనుమానాస్పదంగా గుంటలో పడి గుర్తిని వ్యక్తి మృతి చెందిన సంఘటనకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. మండల పరిధిలోని మాచినపల్లి గ్రామ శివారులో సబ్స్టేషన్ పక్కన ఉన్న కుంటలో గుత్తి లేని మృతదేహం లభ్యమయింది గ్రామస్తులు చూసి స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించడంతో స్థానిక ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ సిబ్బంది హుటా కొట్టిన సంకట సలాం చేరుకొని మృతదేహాన్ని బయట తీయడం జరిగింది ఈ మృతుడికి పూర్తి వివరాలు తెలవాల్సిన ఉంది.

# ఆకలి భరించలేక ఆటో కార్మికుడి మృతి



**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్:**

దౌల్తాబాద్ సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గ్రామానికి చెందిన పయ్యావుల యాదగిరి 37 మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం పయ్యావుల యాదగిరి ఆటో నడుపుకుంటూ భార్య పిల్లలను పోషిస్తూ ఉండేవారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు రావడంతో వారిచ్చిన గ్యారంటీలో ఉచిత బస్సు సౌకర్యం కావడంతో మహిళలు బస్సుకు వెళ్లడంతో రోజురోజుకీ పూట గెలవడమే కష్టంగా మారింది. పిల్లలు ప్రణీత్, ప్రణవి ఒక పూట భోజనం పెట్టని దుస్థితి ఏర్పడింది. ఆటో నడపడం మూలంగా ఇబ్బందిగా ఉందని తోటి మిత్రులకు గతంలో సమాచారం అందించినప్పటికీ వారు నెలకు సరిపోయే వంట సామాగ్రిని అందించారు. సరుకులు అయిపోయిన విషయాన్ని మిత్రులకు సమాచారం అందించకపోవడంతో పాటు ప్రతిరోజు మంచి నీళ్లు తాగుతూ పూట కలపడం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యకు గురయ్యాడు. ఆదివారం తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ 108 వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో ఎక్స్‌రే తీయాలని వైద్యులు తెలపడం మూలంగా దానికి ఖరీదు 700 రూపాయలు లేకపోవడంతో బస్టాండ్‌లోనే తుదిశ్వాస విడిచాడు. సోమవారం స్వగృమైన దొమ్మాట గ్రామంలో యువకులు, మానవత్వాదులు చందాలు పోగుచేసి అంత్యక్రియలను నిర్వహించారు.

# చదువే ముద్దు.. సెల్ ఫోన్ వద్దు

## ప్రిన్సిపాల్ మధు శ్రీవత్సవ

**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

చదువే ముద్దు.. సెల్ ఫోన్ వద్దని దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవత్సవ అన్నారు. సోమవారం కాలేజీలో స్టూడెంట్ కౌన్సిలర్‌చే మానసిక ఆరోగ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్ంగా విద్యార్థులకు మానసిక ఒత్తిడి, పరీక్షల భయం ఇంటర్మీడియట్ స్థాయిలో జరుగుతున్న ఆత్మహత్యలు అలాగే అనేక రకాల విషయాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ప్రధానంగా విద్యార్థుపై సెల్ ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉందని, ఆ సెల్‌ఫోన్‌ల వాడకం తగ్గించుకోవాలన్నారు. సరియైన స్నేహితులతో మంచిని స్వీకరించి సమయాన్ని వృధా చేయకుండా, విచక్షణ , వివేకంతో, చక్కని సమయపాలనతో విద్యార్థులు మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే స్టూడెంట్ కౌన్సిలర్ సంపత్‌కుమార్ విద్యార్థుల్లో చిన్నపాటి అంశాలను దృష్టిలో ఉంచుకొని కఠిన నిర్ణయాలు తీసుకొని తల్లి దండ్రులకు తీరని శోకం మిగిల్చకూడదని, ఏదైనా ఉంటే సంబంధిత అధ్యాపకులతో చర్చించి సమస్య పరిష్కార మార్గాలను కనుక్కొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట:**

రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చిన్న శంకరంపేట మండల ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రుద్రారం మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ఐకేపీ ఏపీఎం లక్ష్మినారాయణలు ప్రారంభించారు. అనంతరం ఏపీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐకేపీ ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండలంలో ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతులకు మేలు చేయాలని ఉదేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ రకానికి 2320, బీగ్రేడ్ రకానికి 2300 క్వింటాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఐకేపీ సీసీ రాజు పాల్గొన్నారు.



# అధిక సాంద్రతపై రైతులకు అవగాహన




**ప్రజాభూమి ప్రతినిధి,నాగర్‌కర్నూల్ :**

అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుపై నూజివీడు సీడ్స్ వారి సౌజన్యంతో రైతులకు అవగాహన కల్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నల్లవెల్లి గ్రామానికి చెందిన రైతులు రవీందర్ రెడ్డి 6 ఎకరాల్లో విన్నర్ ప్రత్తి రకం పంట సాగు చేస్తున్నాడు. దీంతో సోమవారం కేవీకే పాలెం యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, నూజివీడు ప్రతినిధులు పాటిల్, నర్సింహరెడ్డి, ఆర్‌ఎం రాములు, ఏఎస్‌ఎం నర్సింహులు పాల్గొని రైతులకు అధిక సాంద్రత పద్ధతికి, మామూలు పద్ధతికి ఉన్న తేడాలపై అవగాహన కల్పించారు. రైతులు నూజివీడ్ విన్నర్ సీడ్‌స్‌తో అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శిశువును అమ్మకానికి పెట్టిన మహిళ

**ప్రజాభూమి ప్రతినిధి దౌల్తాబాద్ :**

శిశువును అమ్మకానికి పెట్టిన ఘటన మండల పరిధిలోని ఇందుప్రియాల్‌లో చోటు చేసుకుంది. మల్లన్నసాగర్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఓ మహిళ తన 20 రోజుల శిశువును అమ్మకానికి పెట్టింది. గజ్వేల్ మార్కెట్ యార్డు నుండి అమ్మకం కోసం ఇద్దరు వ్యక్తులతో కలిసి బైక్‌పై ఇందుప్రియాల్ అటవీ సమీపానికి వచ్చింది. శిశువు కొనుగోలు ధర విషయంలో భిన్నాభిప్రాయాలు రావడంతో గొడవపడ్డారు. అటవీ ప్రాంతంలో ఉన్న మేకల కాపరులు ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఐసీడీఎస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకునేలోగా మహిళతో పాటు శిశువును అక్కడే వదిలి వెళ్లారు. దీంతో అధికారులు సదరు మహిళ, శిశువును స్థానిక అంగన్‌వాడీ కేంద్రానికి తరలించారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్ ఉమర్ సుల్తాన బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించగా తల్లి బిడ్డలను సిద్దిపేట బాలల సంరక్షణ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గిరిజ, చైల్డ్ ప్రొటెక్షన్ బలరాం, చైల్డ్ హెల్ప్ లైన్ కవిత, నర్సు శ్యామల అంగన్‌వాడీ టీచర్లు మంజుల, సువర్ణ ఉన్నారు.

# భారీ వర్షం.. కొట్టుకుపోయిన ధాన్యం

**ప్రజాభూమి ప్రతినిధి, చేగుంట:**

గత వారం రోజుల నుంచి వాతావరణ మార్పులతో చేగుంట మండలంలో మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కురిసిన అకాల వర్షానికి రైతులు రోడ్లపైన ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయి ముద్దయింది. మండలంలోని బోనాల, పులిమామిడి, రెడ్డిపల్లి, రుక్మాపూర్ తదితర గ్రామాల్లోని భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోడ్లపై ఆరబోసి వరి ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో అరుగలం కష్టపడి పంట పండించిన రైతన్నలు తీవ్ర మనస్థాపానికి గురై ఆవేదన చెందుతున్నారు.



ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యం చేతికొచ్చి అమ్ముకునే సమయంలో కళ్ళ ముందే వర్షానికి కొట్టుకపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాభూమి ప్రతినిధి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గుండ్లపోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200809 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం గుండ్లపోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితులతో ఆత్మీయంగా పలుకరించుకుని విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు.

# క్రీడాకారులకు అభినందన

## జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్‌రెడ్డి




**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట్:**

ఈ నెల 28వ తేదీ నుండి మహబూబునగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 18 జూనియర్స్ విభాగంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు శ్రీ విజ్ఞాన భారతి స్కూల్ విద్యార్థులు మజ్జి సాయికుమార్, బొమ్మ బన్నీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్‌రెడ్డి సోమవారం విద్యార్థులను అభినందించారు. శ్రీ విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల తుంకుంట ప్రిన్సిపాల్ జంగారెడ్డితో కలిసి హనుమంత్‌రెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

## 7వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి నగేష్ యాదవ్



**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట్ :**

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ లక్ష్మి నగేష్ యాదవ్ అన్నారు. తుంకుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రెడ్డి కాలనీలో స్థానిక కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నగేష్ యాదవ్ సోమవారం కాలనీలో పలు సమస్యలపై కమిషనర్ వెంకట గోపాల్, అధికారులతో కలిసి పర్యటన చేశారు. వాటర్ లైన్ గురించి, రోడ్ల గురించి కాలనీకి సంబంధించిన వివిధ సమస్యలపై డీఈ, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారులకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కౌన్సిలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తుంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్‌యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు లక్ష్మపూర్ గ్రామ పరిధిలో విద్యుత్ అంతరాయం

**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట్ :**

లక్ష్మపూర్ గ్రామ పరిధిలో మంగళవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని అలియాబాద్ విద్యుత్ ఏఈ వెంకటనారాయణ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లక్ష్మాపూర్ సబ్ స్టేషన్‌లో ఐడీఏ లక్ష్మాపూర్ పీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్ష్మాపూర్ గ్రామంతో పాటు ఇండస్ట్రియల్, వ్యవసాయ పొలాలకువిద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విషయం విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.



# కివీస్ చేతిలో ఓటమి ఎఫెక్ట్

## క్లిష్టంగ్ మారిన భారత్ ఫైనల్ అవకాశాలు ఆసక్తికరంగా డబ్లూటిసి సమరం



దుబాయి: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో అనూహ్య ఓటమి చవిచూసిన టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్లూటిసి) ఫైనల్ అవకాశాలను క్లిష్టంగా మార్చుకుంది. భారత్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఇకపై ఆడే ఏడు మ్యాచుల్లో కనీసం నాలుగింటిలో గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. రానున్న రోజుల్లో భారత్ మరో ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో రెండు సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో ఆడుతుంది. మరో ఐదు మ్యాచ్‌లు ఆస్ట్రేలియా గడ్డపై ఆడాల్సి ఉంది. ఇక కివీస్‌తో బెంగళూరుతో జరిగిన తొలి టెస్టులో భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన టీమిండియా మొదటి టెస్టులో చిత్తుగా ఓడింది. దీని ప్రభావం డబ్లూటిసి టోర్నీ పాయింట్ల పట్టికపై పడింది. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ 74.24 శాతంతో ఉంది. కానీ కివీస్ చేతిలో ఓటమితో 68.06 శాతానికి పడిపోయింది. ఇప్పటి వరకు టీమిండియా 12 టెస్టులు ఆడి 8 విజయాలను సొంతం చేసుకుంది. మూడు మ్యాచుల్లో ఓటమి పాలైంది. ఓ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది.

**ఫైనల్‌కు అర్హత సాధించాలంటే..**

భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలువాలంటే ఇకపై ఆడే ఏడు టెస్టుల్లో కనీసం నాలుగింటిలో విజయం సాధించక తప్పదు. అంతేగాక పాయింట్ల కోత కూడా లేకుండా చూసుకోవాలి. స్లో ఓవర్ రేట్ ఉంటే దాని ప్రభావం పాయింట్లపైనా..పర్సంటేజీలపైనా పడే అవకాశం ఉంది. దీంతో భారత్‌కు రానున్న ఏడు మ్యాచ్‌లు చాలా కీలకమనే చెప్పాలి. ఇప్పటి వరకు వరుసగా రెండు సార్లు డబ్లూటిసి ఫైనల్‌కు అర్హత సాధించిన భారత్ ఒక్కసారి కూడా ట్రోఫీ సాధించలేక పోయింది. ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తోంది. అయితే న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఘోర పరాజయం భారత్ ఫైనల్ అవకాశాలను క్లిష్టంగా మార్చింది. అయినా కూడా భారత్ ప్రస్తుతం 74.24 శాతంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుంది. కివీస్‌తో జరిగే మిగిలిన రెండు టెస్టుల్లో భారీ తేడాతో విజయం సాధించాల్సిన పరిస్థితి భారత్‌కు నెలకొంది. ఈ రెండు మ్యాచుల్లో గెలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో ఒక టెస్టులో గెలిచినా సరిపోతోంది. కాగా, పుణె, ముంబైలలో కివీస్‌తో భారత్ మిగిలిన రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఫైనల్ అవకావాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా 12 మ్యాచుల్లో 8 విజయాలు, 3 ఓటములు, ఒక డ్రాతో రెండో స్థానంలో నిలిచింది. రానున్న రోజుల్లో ఆస్ట్రేలియా సొంత గడ్డపై భారత్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. దీంతో పాటు శ్రీలంకతో రెండు టెస్టుల్లో తలపడనుంది. ప్రస్తుతం జట్టు 62.50 శాతంతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఫైనల్ చేరాలంటే కనీసం నాలుగు టెస్టుల్లో గెలవాల్సిన పరిస్థితి ఆస్ట్రేలియాకు నెలకొంది. కాగా, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండడం కంగారూలకు కలిసివచ్చే అంశంగా చెప్పాలి. ఇక శ్రీలంక 55.56 శాతంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. లంక ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన ఐదు విజయాలు, నాలుగు ఓటములు చవిచూసింది. రానున్న రోజుల్లో దక్షిణాఫ్రికాతో రెండు, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు టెస్టుల్లోనూ గెలిస్తేనే లంకకు ఫైనల్ అవకాశాలు ఉంటాయి. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లంకకు ఇది అంత తేలికకాదనే చెప్పాలి. రెండు బలమైన జట్లను ఓడించడం లంకకు అంత తేలికేం కాదు. న్యూజిలాండ్ 44.44 శాతంతో నాలుగో స్థానంలో ఉంది. భారత్‌తో విజయం కివీస్‌ను ఫైనల్ రేసులో నిలిపింది. ప్రస్తుతం కివీస్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో గెలిచింది. ఐదింటిలో ఓటమి పాలైంది. రానున్న రోజుల్లో భారత్‌తో రెండు, ఇంగ్లండ్ మూడు టెస్టుల్లో కివీస్ తలపడాల్సి ఉంది. ఈ ఐదింటిలో భారీ తేడాతో గెలిస్తేనే ఫైనల్ చేరే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి.

# నొప్పి పూర్తిగా తగ్గిపోయింది



**ఫిట్‌నెస్‌పైనే దృష్టి: మహ్మద్ షమి**

బెంగళూరు: తాను గాయం నుంచి పూర్తిగా కోలుకున్నానని, ఇకపై పూర్తి దృష్టి ఫిట్‌నెస్‌పైనే పెడుతానని టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి పేర్కొన్నాడు. వన్డే ప్రపంచకప్ తర్వాత షమి చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచి షమి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అయితే ప్రస్తుతం షమి బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. రానున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో టీమిండియాలో చోటు సంపాదించాలనే లక్ష్యంతో కనిపిస్తున్నాడు. దీని కోసం ఫిట్‌నెస్ సాధించడంపై పూర్తి దృష్టి సారించాడు. తనకు ఎలాంటి నొప్పి లేదని, పూర్తి ఆరోగ్యంతో ఉన్నానని, త్వరలోనే దేశవాళీ క్రికెట్‌లో ఆడతానని షమి స్పష్టం చేశాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో సత్తా చాటి భారత జట్టులో తిరిగి చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని వివరించాడు. పూర్తి ఫిట్‌నెస్‌తో మళ్లీ క్రికెట్‌లో అడుగుపెడతానని షమి పేర్కొన్నాడు.

**స్విమ్మింగ్‌లో కున్వర్ సింగ్ పతకాల పంట**

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రంగారెడ్డి జిల్లాకు చెందిన కున్వర్ సాయి విజేందర్ సింగ్ పతకాల పంట పండించారు. మధ్యప్రదేశ్ వేదికగా జరిగే జాతీయ స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర స్విమ్మర్లను ఎంపిక చేసేందుకు ఈ పోటీలు నిర్వహించారు. నవంబర్ 12 నుంచి జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలు జరుగనున్నాయి. కాగా, సెలెక్షన్స్ కోసం సికింద్రాబాద్‌లోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో పోటీలను నిర్వహించారు. పురుషుల విభాగం పోటీల్లో కున్వర్ సింగ్ మూడు స్వర్ణాలు, ఒక రజత పతకం గెలుచుకున్నారు. 400, 200 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో రెండు, వ్యక్తిగత 200 మీటర్ల మెడ్లీ విభాగంలో ఓ స్వర్ణం సాధించాడు. అంతేగాక 100 మీటర్ల ఫ్రీస్టయిలో రజతం కూడా సొంతం చేసుకున్నాడు.



# నిబద్ధతకు నిదర్శనం

- మహబూబ్‌నగర్‌లో రూ.80 లక్షల వ్యయంతో టర్ఫ్ వికెట్
- భవిష్యత్‌లో రంజీ మ్యాచ్‌ల నిర్వహణకు కసరత్తు
- వచ్చే ఏడాదిలో శాటిలైట్ అకాడమీ పనులు ప్రారంభిస్తాం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు

**ప్రజాభూమి ప్రతినిధి, మహబూబ్‌నగర్:**

భవిష్యత్‌లో రంజీ మ్యాచ్‌లు నిర్వహించే విధంగా మహబూబ్‌నగర్ స్టేడియాన్ని తీర్చిదిద్దుతామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని హెచ్‌సీఏ క్రికెట్ స్టేడియంలో టర్ఫ్ వికెట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్ రావుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడాశాఖ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యులు దల్జిత్‌సింగ్, దేవ్‌రాజ్, బసవరాజు, సీజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం డ్రెసింగ్, రిఫ్రెషింగ్ రూమ్‌స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ సుమారు రూ.80 లక్షల వ్యయంతో టర్ఫ్ వికెట్ పనులు ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ క్రికెట్ అభివృద్ధి పట్ల తమ కార్యవర్గ సభ్యులకు ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. త్వరలో స్టేడియంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం మరో రూ.20 లక్షలను కూడా విడుదల చేయనున్నామని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం, మంచి హోటళ్లు మహబూబ్‌నగర్ స్టేడియంకు సమీపంలో ఉండడంతో ఇక్కడ రంజీ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఆస్కారం ఉందని, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. గతంలో చెప్పిన విధంగా హైదరాబాద్ జింఖానా స్టేడియంలోని అకాడమీ మాదిరిగా మహబూబ్‌నగర్‌లోనూ అత్యాధునిక వసతులతో ఒక శాటిలైట్ అకాడమీని నెలకొల్పనున్నామని, వచ్చే ఏడాది ఈ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ క్రికెట్ సంఘం కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

- యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి
- ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ, ఓటర్ జాబితా రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ



**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 202425 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఖీమ్యా నాయక్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని ,వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు ఓటర్ జాబితా సవరణ 202425 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సిరిసిల్ల, వేములవాడ తహసిల్దార్ లు మహేష్, స్వీప్ నోడల్ అధికారి జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ కోసం స్థల పరిశీలన

**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**

రైతులకు అనుగుణంగా ఉండేందుకు ప్రస్తుతం వేములవాడలో కొనసాగుతున్న మార్కెట్ యార్డ్ ను మర్రిపల్లిలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న విశాలమైన స్థలంలోకి మార్చేందుకు రెవెన్యూ , ఇంజనీరింగ్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. రైతులతో పాటు సామాన్య ప్రజలు, క్రీడాకారుల అవసరాల కోసం వ్యవసాయ మార్కెట్ కు అనుసంధానంగా వేములవాడలో ఉన్న మిని స్టేడియం వలే ఇక్కడ విశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తాం..ప్రజా అవసరాలు తీర్చేలా భూములు అభివృద్ధి చేసేందుకే మొదటి ప్రాధాన్యత... ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతాం.భూమిని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై అధికారులతో చర్చించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం...



# నిర్ణీత గడువులోగా ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే అర్జిల పరిష్కారంలో జాప్యం వద్దని పేర్కొన్నారు. మొత్తం 149 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 76, సిరిసిల్ల మున్సిపల్ కు 18 ,విద్యా శాఖకు, జిల్లా వైద్యాధికారి, ఎస్డీసీ, డీఆర్డీఓ కు 6, జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ కు 4, ఉపాధి కల్పన శాఖకు 3, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, కోనరావుపేట, సెస్ శాఖకు రెండు చొప్పున, ఏడీ సర్వే, మైన్స్, అటవీశాఖ, ఎల్ డీఎం, డీ ఎస్ సీ డీ ఓ, దేవాదాయ శాఖ ఒకటి చొప్పున వచ్చాయి.ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ఇష్టమైన సోమవారం కావడంతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ముందుగా స్వామి వారి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాస్ రోడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బింగి స్వామి,శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. వీరితో మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,గూడేల్లి శ్రీకాంత్,బైరి సంతోష్,శ్రీనివాస్,పోచయ్య,శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కలరు.

# ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన భాను కృష్ణ



**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు నూతన ఏజీపీగా పుప్పాల భాను కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా భాను కృష్ణకు న్యాయవాదులు, వేములవాడ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.


ప్రజాభూమి




# ‘దయచేసి చప్పట్లు కొట్టొద్దు’

**వైద్యురాలి హత్యాచార ఘటనపై శ్రేయా ఘోషల్ గీతం**

పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ గతంలో తన కాన్సర్ట్‌ను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ కాన్సర్ట్‌ను ఆమె నిర్వహించారు. ‘ఆల్ హార్ట్స్ టూర్’లో భాగంగా కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ఆమె (Shreya Ghoshal) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ వైద్యురాలి హత్యాచార ఘటనపై భావోద్వేగ గీతాన్ని ఆలపించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ‘గాయపడిన నా శరీరం బాధను ఈ రోజు మీరు వింటున్నారు..’ అంటూ సాగే పాటను శ్రేయా ఉద్వేగభరింతగా ఆలపించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులు ఎదుర్కొనే బాధ, వారి ఆవేదనను ఆమె ఈ పాట రూపంలో వినిపించారు. ఈ పాటకు ఎవరూ చప్పట్లు కొట్టొద్దని ఆడియన్స్‌ను గాయని కోరారు. ఆమె పాట పాడడం పూర్తయ్యాక స్టేడియం మొత్తం ‘వీ వాంట్ జస్టిస్’ నినాదాలతో హోరెత్తింది. ఇక శ్రేయ ప్రోగ్రామ్‌పై ఆమెను ప్రశంసిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కునాల్ ఘోష్ పోస్ట్ పెట్టారు. ‘ఈ ఘటనపై ఆమె ఎంతో బాధపడ్డారు. కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు మహిళల భద్రతపై గీతాన్ని ఆలపించి అందరి హృదయాలను కదిలించారు. హత్యాచారాల ఘటనలపై నిరసనలు అవసరం’ అని పేర్కొన్నారు. ఆర్జీ కర్ ఆసుపత్రి ఘటనపై గాయని గతంలో స్పందించారు. దీని గురించి తెలిశాక తన వెన్నులో వణుకు పుట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్రూరమైన చర్య అని.. తనపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు.





# ఇద్దరు భామలతో రణ్‌బీర్ యాక్షన్?

చిత్రపరిశ్రమలో ప్రస్తుతం అందరి దృష్టి ‘ధూమ్ 4’ చిత్రంపైనే. సినీప్రియులను విశేషంగా ఆకట్టుకున్న ‘ధూమ్’ ఫ్రాంచైజీలో భాగమిది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిలింస్ తీర్చిదిద్దుతున్న ఈ నాల్గో భాగంలో బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి మరో ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో బాలీవుడ్ అందాల తారలు కియారా అడ్వాణీ, శార్వరీ వాఘ్‌లు కథానాయికలుగా నటించనున్నట్లు తెలుస్తోంది. “ప్రస్తుతం ‘ధూమ్ 4’ స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో రణ్‌బీర్ సరసన నటించడానికి కియారా, శార్వరీలతో చర్చలు జరుపుతోంది చిత్రబృందం. వీరిద్దరిలో ఒకరు పోలీసుగా, మరొకరు విలన్ పాత్రలో మెరవనున్నారు. త్వరలో పూర్తి విషయాల్ని అధికారికంగా వెల్లడించనున్నార”ని రణ్‌బీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి ఈ అందాల భామలతో రణ్‌బీర్ చేసే సందడి ఎలా ఉంటుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచిచూడాల్సిందే.

# ఆ విషయంలో భయం.. అందుకే హిందీ మాట్లాడను



సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ ‘సిటాడెల్: హనీ బన్నీ’. అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈనేపథ్యంలో టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ సిరీస్‌పై ఆసక్తిని పెంచుతోంది. తాజాగా నటీనటులతో పాటు సిరీస్ దర్శకులు రాజ్ అండ్ డీకే ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సిరీస్‌లో కథానాయికగా మొదట సమంతను అనుకోలేదని దర్శకుడు అన్నారు. “ది ఫ్యామిలీ మ్యాన్2’ చిత్రీకరణ సమయంలో సిటాడెల్ స్క్రిప్ట్ దశలోనే ఉంది. అందుకే మేము సమంతకు దీని గురించి చెప్పలేదు. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక హీరోగా వరుణ్‌ను ఎంపిక చేశాం. కథానాయికగా ఎవర్ని తీసుకోవాలని ఆలోచించాం. వరుణ్ హిందీ మాట్లాడతాడు కాబట్టి కథానాయిక కూడా హిందీ మాట్లాడేవారైతే బాగుంటుందనుకున్నాం. ‘ది ఫ్యామిలీ మ్యాన్2’ సమయంలో సమంత హిందీ మాట్లాడలేదు. అందుకే ఆమెను కాకుండా మరొకరిని తీసుకోవాలనుకున్నాం. అయితే ఒక రోజు సమంత హిందీలో మాట్లాడడం చూసి ఆశ్చర్యపోయాం. అంత స్పష్టంగా ఎలా మాట్లాడిందో అర్థం కాలేదు. వెంటనే ఆమెతోనే సిరీస్ చేయాలని భావించాం” అన్నారు. ఇక ఈ వ్యాఖ్యలపై సమంత స్పందిస్తూ.. ‘హనీ(సిటాడెల్‌లో సమంత పాత్ర)కు హిందీ బాగా వచ్చు. ఈ విషయాన్ని మీరు గుర్తించలేకపోయారు. కాకపోతే ఉచ్చారణలో లోపాలుంటాయేమోనన్న భయంతో నేను వేదికపై హిందీలో మాట్లాడను’ అన్నారు.




# జనవరిలో స్కై ఫోర్స్?

‘సర్ఫిరా’, ‘ఖేల్ ఖేల్ మే’ చిత్రాలతో ఇటీవలే ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్ కుమార్. ప్రస్తుతం ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘స్కై ఫోర్స్’. యాక్షన్ డ్రామా నేపథ్యంలో సందీప్ కేవ్లానీ తెరకెక్కిస్తున్నారు. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఇందులో సారా అలీ ఖాన్, వీర్ పహారియా, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. “చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ నిర్మాణానంతర పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. క్రిస్మస్‌కు విడుదల కాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌తో ప్రచార కార్యక్రమాల్ని మొదలు పెట్టనుంది చిత్రబృందం. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 24న విడుదల చేయాలని నిర్ణయించుకుంది చిత్రబృందం” అని అక్షయ్ కుమార్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈయన ‘కన్నప్ప’, ‘జాలీ ఎల్ఎల్‌బీ 3’, ‘హౌస్‌ఫుల్ 5’ చిత్రాలతో బిజీగా ఉన్నారు.





printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)